

# పట్నమొచ్చిన పల్లె

భూపాల్ · లేఖా నవలిక

ప్రియమైన చంద్రా!

మవ్వొస్తవంటె శిమ్మసీకటి మనను నిండ చంద్రుడు పోసినట్టుంది. ఊరంత దవ్వ పాటచ్చి ఏవె గుండ్లకాడికి ఎదురొస్త. నిజంగ నవ్ను జూడకుండ ఇన్నివెల్లు ఎట్లున్ననో ఇశిత్రంగుంది. వేవెట్లున్నవంటె నన్ను నా ఇంట్ల బాధలు మోట బొక్కెన కుండె పెత్తాళ్ల తోటి కట్టేసినయ్.

మా నాయిన సంగతంటవా! 'సీమరు లేకపోతే ఒత్తి సర్రసర్ర కాలిపోయినట్టు బతుకుమీద ఆశ నంపున్నట్టుంది. దినం దినం దెగ్గరైతుండు. రేవు పొద్దున డాక్టరొచ్చి నూసి ఈడనే వుండాల్నా పట్నం గొనపోవాల్నా చేస్తునన్నడు. పట్టిన జెరం ఓ మానాన ఇడుస్తలేదు. ఏం దింటలేదు. దగ్గి దగ్గి ఇప్పడే కండ్లమీద రెప్పలు మూసుకుండు. మొన్న పున్నం నాడు నువ్వు రాసిన ఉత్తరం పొయ్యింట్ల కూసుండి నేను సదువుతుంటె శాతగాకున్న మెల్లెగ కట్టె ఆసర తోటి లేసొచ్చి" చంద్రయ్య రాసిన ఉత్తరమా? మంచిగున్నడటనా?"అని అడిగిండు. నీళ్ళు దాగి ఎన్నడు లేంది నవ్వుకుంటు పొయ్యిండు.

శాన రాత్రైనట్టుంది. గిన్నెలు, కుండలన్నీ కడిగి పొయ్యి అలికిన. ఒత్తు నిండ నీళ్ళు పోసిన తెల్లారితే పొయ్యి ముట్టియ్య అగ్గిపెట్టె లేదు. కుంపట్ల నింగలమున్నా ఎందుకైన మంచిదని తమ్మున్ని జూస్తె అడు నిదపొయ్యిండు. లేనబుద్ధిగాలె. బొంత ముదురుకొని పండిన అన్ని జూస్తుంటె నువ్వు రాసిన 'బాల కార్మికులు' మాదిరొస్తున్నారు.

సలి మొదలైంది. కాళ్ళు సేతులు ఇర్రుమంటున్నయి. తెనగలి పెడుతుంది. ఎక్కడనన్న నానబడ్డదో ఏమో! విశాఖ కార్తీ వాన విషంతోటి సమానమంటరు. వనులకు మనుషుల రోగాలొస్త యట. తోటలకు దున్నకాలైతున్నయ్. పూంన ఒడ్లు అలుకుల్లు. కందికాయ తినేటట్టుగెంది. ఎళ్ళుండి దీపావళి. నోములు, రతాలు చేసోళ్ళు ఇండ్లకు మన్నాలేసి అలుకు, పూతలు చేస్తున్నరు. చేల గట్ల పొండ బంతిపూలు నిండుగ పూసి నీ నవ్వును గుర్తు చేస్తున్నయి.

ఎన్ని బాధలున్నా! ఈ పొలాలు, పొలాల నిండ అందం జూస్త, పనులల్ల మునిగి పాటలు పాడుకుంటుంటె అన్నీ మర్చిపోతం. నీ ఉత్తరం రాసినప్పడల్లా ఊరి ముచ్చట ఏదో ఒకటి తప్పకుంట రాయాలనిపిస్తది. ఏవో ఇంటి సంగతులు, బాధలు రాసి టక్కున కంతం జేస్తె రాసినట్టే వుండదు. నా వాల్గు రోజుల కింద ఒక గమ్మతే జరిగింది. కులం సంగతే. అది జెప్త ఇనుమరి.

మాదిగ దంచుక చంద్రయ్య పాపిరెడ్డి తాన్నే జీతముండు అయిన దీపాలికి పెద్దపిల్ల జానమ్మను అత్తగారింటికెల్లి తొల్కొస్తందుకు రంగాపురం పొయ్యిండు. ఆ మల్ల పాపిరెడ్డి వనుల విడుస్తాల్లు ఎవ్వరు లేకుంటె చంద్రయ్య రొండేపోరి పద్మకు వనుల నిడువుమని చెప్పి పొయ్యిండట. పద్మ మా తమ్ముని తోటిది, అరు వెల్లసంది నా తోటి కలల్వకొయ్య ఒస్తుంది.

అది ఎర్రగుండ్ల పొంటి మంద నల్లిచ్చుక పొయ్యి ఇప్పళ్ళు దాటి కంచెల మేవుతుందట. రొండు జాములప్పుడు తెల్ల బట్టల పిలగాడు ఒక్కడే ఏడ్సుకుంట కంచెల కనిపిచ్చిండు. ఆగమైనట్టుండు. ఆ పోరగాన్ని గుర్తుపట్టి "ఏంది! చిన్న పంతులూ!"అని పల్కరించిందట. ఆ చిన్న పంతులు పట్నం కెల్లి నిన్ననే ఒచ్చిండట. ఎవరో కోతులున్నయని జెప్తె అవిటిని జూద్దామని కంచె దిక్కు ఒచ్చిండట. ఇప్ప చెట్లు కనవడవేలేదట. కోతులు గూడ కనవడ లేదు గని బాట తప్పి కంచెలన తిరిగి తిరిగి ఇక భయమైతుందని పద్మకు చెప్పిందట.

అన్ని జూస్తె పద్మకు అయ్యో పాపమనిపిచ్చింది. 'ఏం గాదు నా ఎంబడే వుండు. ఇన రొండు జార్ల పొద్దుది. పొద్దు గూట్లెపడంగానే పోదాం" అన్నది. 'కాదు ఇప్పడే పోదా'మంటడు అడు. అని పెదువులు, నాలికె ఎండిపొయ్యి గుద్దు గుంజుకపోయివున్నయట. అది జూసి "దబ్బున్నే చూస్తనన్నడు మా అయ్య ఒస్తె ఇప్పడే పోదాం వుండు" అన్నదట. చెంద్రయ్య ఎంతసేపట్కి రాలేదు. ఆ పోరగాని కేమొ సచ్చేటంత దూపైతుంది. దూపకు కులం లేదు గదా నీళ్ళు ఇయ్యుమని అడిగిండు. పద్మనేమో" ఓయమ్మో! ఇంకేమన్నా వుందా? నా బుడ్డిలున్న నీళ్ళు దాగితె నీ కులం లేకుంట పోతది. మీ తాత పెద్ద పంతులు ఇన్నడంటె నా పానం దీస్తడు. ఒద్దు" అన్నదట.


ఇంక జేతనైంక ఆ పోరగాడు ఏడువందుకుండు. నీళ్ళు పొయ్యుమని ఒకటే బతిలాడవట్టిండట. ఈపోరి ఈ గోస జూడలేక నీళ్లిచ్చింది. కడుపునిండ దాగిండు. 'ఇగ పోదాంపా' అంటడట. ఇప్పడే వనులగొట్కు పోతె పాపిరెడ్డి పటేలు తోలలొలిచేస్తడని ఆ పిల్ల జెప్తకుంట్లనే ఇక ఏమన్న గానీమని పాతాల గుట్ట దిక్కు వనులను అల్లిచ్చి ఒక్క పరుగున అన్నీ దీప్కొని కంచె అంచుకు దెచ్చి తొవ్వ జూసి మల్ల ఎన్కకు వనులగతె పొయ్యిందట.

ఆ పోరడు ఇల్లు జేరిండు. రాత్రయ్యింది. ఆటలాడుకుంటు పోట తోళ్లతోట ననలు చిన్న పంతులుకు నీళ్ళు పోసినట్టు పద్మ జెప్పింది. ఆ పోరగాళ్లంత పక్కున నవ్వి తెల్లారినంక చిన్న పంతులుపోతుంటె జూసి కులం బోయిందని ఎక్కిరిచ్చింద్రు.. అసు పొయ్యి తాత పంతులుకు జెప్పిండు.

ఇగ మన పెద్దపంతులు సంగతి నీకు తెల్వంది గాదు. అయనకున్న కరణపోని బాయికాడ. టమాట తోట బాగా గాస్తుంది. ఈ సదుమ పైన కండ్లకు కనవడి ఆ కండ్లు నెత్తిలనే వుంటున్నయి. పిలగాని కులం బోయిందని నవ్వుకుంట అన్నా రేవు ఊరిల పుట్టగతులుండయని బాపనోళ్లకు కదరిచ్చేదే తక్కువైతదని, మడీ, అచారం, నిష్ట అంత కష్టమైపోతయని వెంటనే పిల్లల పట్కొవెట్టి తిడితె అళ్లు పద్మ చెప్పిందన్నారు. పద్మ ఎవ్వరిని అడిగి చంద్రయ్య బిడ్డేనని 'అన్ని తొల్కరమ్మని కానీ అయన తోటి కబురు వెట్టిండు' అన్ని సంగతులన్నీ చంద్రయ్య పద్మ వెంట వెట్టుకొని పంతులింటికి పాయెనట. అది నీళ్ళు పోసిన

## పసియంత్రాలు

నీ అరచేతులు నా వేళ్ళంత పొడవైనాలేవు
నీ కాళ్ళు గాడిదల కాళ్ళంత బలమైనా లేవు
అయినా మేం నీచే కప్పలు తీయిస్తాం
పళ్ళాల ఎంగిలి నీ కడుపుకి పెడ్తాం
మా వేడి టీ గ్లాసంత ఎత్తైనా లేవు నువ్వు
నువ్వు బాలుడివన్న దృష్టి మాకు మా పిల్లల్ని చూసైనా తట్టదు
తట్టినా ఒప్పుకునేందుకు తలవంపులు మాకు
అమ్మదగ్గిర పాలు తాగివస్నాళ్ళే నువ్వు చిన్నారివేమో
పనివాడితనమే నీ పసితనమేమో
నీ జీవితం హోటలు బల్లలపై తుందుగుడ్డగానో
పీడకళ్ళని నింపుకున్న తట్టలానో
డబ్బుకి పుట్టిన పిల్లల సంరక్షణా యంత్రంగానో స్థిరపడుతుంది
ముక్కుపచ్చలారని నీ కాలం
బస్సుల్ని రైళ్ళని శుభ్రం చేసి చేయి చాస్తూనో...
మెకానిక్ షెడ్లలో రోజురోజుకీ మసిలూరిపోతూనో
పాలిష్ బూట్ల క్రింద పడ్తూ లేస్తూనో...
సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది
మా పిల్లల కోసం మేం చాక్లెట్ల, బిస్కెట్ల,
ఐస్క్రీముల అందమైన బాల్యాల్ని తయారుచేస్తాం
మేమంతా చదువుకుని, మేమే బాల సంక్షేమ సంఘాలయ్యా
సమావేశాలయ్యా
ఏడాదికోసారి ఇవేళ్టి నీ భవిష్యత్ కోసమే
మాట్లాడుకుంటున్నామని సమర్థించుకుంటాం
మొక్కల్ని పెంచి భూమి పచ్చగా వుండాలని కోరుకుంటాం
ఇప్పుడిప్పుడే వాటుకుంటున్న మీరు
ఎందరో, ఎవారో
బతికేరో, చచ్చేరో
అసలు మీరు ఏ ప్రపంచం అడుగున
కష్టం రెక్కల్లో జీవితాన్ని విర్చుకుంటున్నారో ఆలోచించం
మా కళ్ళెదురుగానే లోకం చాకిరీ అంతా చేయించి
ఇవేళ్టి బాలలే భావి పౌరులంటాం.
సంఘంలో మీరు భాగస్వాములని కూడబలుక్కుని



మా రహస్య పోళ్ళు మేమే మూసుకుంటాం
ఎవడి భవిష్యత్ వాడే చూస్కోవాలంటాం
చదువుకంటే, ప్రగతికంటే, ఆకలి ప్రధానమైన చోట
మేమే అమ్మా నాన్నల మయ్యా
నీ పొట్ట నీ చేతికే ఇస్తాం
అందుకే నువ్వు పాలు తాడం మానగానే శ్రామికుడివయ్యావు
అందుకే బాలుడా! నువ్వు 'లూల్లం' అంటూ
ఒకటుందని తిరిగి చూస్కున్నపుడు మాత్రమే అర్థమయ్యే స్థితికొచ్చేవు

– కె.గీత

సంగతిని నిజమేనని జెప్పింది. తన మనవణ్ణి అడిగితే" నేనెప్పుడు దాగిన? అసలు నేను కంచెలకే పోలే. పగలంత బాయికాడ జామ చెట్టుకింద తీగల తోటి ఆడుకున్న" అన్నడట.

అది నిజమా అవద్దమా అని ఆ పెద్ద మనిషి (పెద్ద పంతులు, ముసలాయన) సూడలేదు. పెద్ద కులపోళ్ల పిల్లలు అవద్దకూడదనుకున్నడు. పద్మను కట్టె తోటి రొండు అంటిచ్చిండు. తిట్టుకుంట మల్ల కట్టెత్తెటాల్లకు అది దూరం ఉరికింది. ఏడ్సుకుంట మంటతోని "నిన్న కోతుల జాస్తనని ఒచ్చి అగమై కంచెల దూపైతుందని ఏడ్సుకుంటె దాగింది నీళ్ళు గాక నా ? నీయమ్మ పొరగా" అనుకుంట ఒకటే ఉరుకు దీసిందట. చంద్రయ్య పంతులు రెండు కాళ్ళు పట్టుకొని తప్పైందని ఇక ముంగిట్కి పోనియ్య లేదు. ఐనా అళ్లకులమాళ్లకుంది. ఈళ్ళ కులం ఈళ్ళకుంది. నాకు ఊరంతా దేవులాడినా బాపనోళ్ళ కులం బోయినట్టు కనవడలే.

చంద్రయ్యా! ఉత్తరం రాసినంతసేపు నా ధ్యాసే. ఇపొంగనే నిద్రతోటి కండ్లు మూతలు పడ్తున్నయ్. పెయ్యంత, మనుసంతా అలిసిపోయి నట్టు గుంది. బైట కీచురాళ్ళు కిర్రున కూస్తు న్నయి. దూరంగా సీకట్లో మినుగుడు పురుగులు గుంపులు గుంపులు ఇయ్యాల్లనే దీపావలన్నట్టు.

నాకు రేపటి ఆలోచన. నాయినను పట్నం దీస్కపోవాల్నవే అంటె ఎట్ల రమ్మంటవు? ఇయ్యాల రాత్రికే నువ్వు ఒస్తె బాగుండుననిపిస్తుంది. ఎప్పుడొ స్తవో? ఈ ఉత్తరం ముట్టంగనే రా! రేపే పొమ్మంటె మేమే ఆడి కొస్తమో ఏమో! ఎట్లా తో[illegible] ఏది ఎట్లన్నా నేను పట్నం నీ దగ్గరికొచ్చిన[illegible] మలా నిన్ను ఇడిసి ఈ ఊరికి ఒక్కదాన్ని రావాలంటె నేతోటిగాదు. ఏ. జెమాలెనో నువ్వే చెప్ప మువ్వొస్తె సరే. ఒకమాల్ల మేం రాకుంటె మల్లా ఉత్తరం రాస్త.

నన్నేం జెయ్యమంటవో మరి!?

నీ

– వసంత

6.11.80